

## మొదటి రోజు రెండు నామినేషన్లు

- నామినేషన్లు స్వీకరించిన రిటర్నింగ్ అధికారి
- ముహూర్తాలు చూసుకుంటున్న ముఖ్యనేతలు

- వివరాలు 2లో..



## బీ ఫామ్ తీసుకున్న వినోద్ కుమార్

- పార్టీ అధినేత కేసీఆర్ నుంచి స్వీకరణ
- ఎంపీ అభ్యర్థి వెంట జిల్లా నేతలు

- వివరాలు 2లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 10

# తెలంగాణ క్యాపిటల్

TELANGANA CAPITAL NEWS

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శుక్రవారం 19 ఏప్రిల్ 2024 | పేజీలు 5

# బీజేపీ VS బీఆర్ఎస్

## పార్లమెంట్ నియోజకవర్గంలో పనులపై ఎవరి గొప్పాలు వారివే..

**ఎంపీ నిధుల విషయంలో గందరగోళం**

**స్మార్ట్ సిటీ నేను తెచ్చానంటే నేను తెచ్చానంటూ సవాల్**

**జాతీయ రహదారుల విషయంలోనూ అదే వైఖరి**

**ఆర్వోబీపైనా ఇద్దరి బలనిరూపణలు**

**అర్థం కాక ప్రజల్లో కన్ఫ్యూషన్**

**నా హయాంలోనే అభివృద్ధి జరిగిందంటున్న పొన్నం**

నేను ఎంపీగా ఏం చేశానని అందరు అడుగుతున్నారు. నా హయాంలోనే స్మార్ట్ సిటీకి కృషి చేసిన. నేనే ఢిల్లీ వరకు పోయి స్మార్ట్ సిటీ వచ్చేలా చేసిన. జగిత్యాల-వరంగల్ జాతీయ రహదారికి నేనే మంజూరు తెచ్చిన. నిధులు నేనే తీసుకొచ్చిన. సిద్దిపేట-ఎల్కతుర్తికి సైతం జాతీయ రహదారికి నేనే నిధులు తీసుకొచ్చిన. తీగలగుట్టపల్లి వద్ద నిర్మిస్తున్న ఆర్వోబీ సైతం నేనే తీసుకొచ్చిన. కేంద్రం నుంచి కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి రూ.12 వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. నేను చేసిన అభివృద్ధి పనులపై కరపత్రాలు సైతం ముద్రించి ఇంటింటికి పంచినం. వాటిలో అన్ని లెక్కలున్నాయి. వాటిని చూశాక మాట్లాడండి.

- కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్



బండి సంజయ్ ఐదేళ్లు ఎంపీగా ఉండి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క పైసా తీసుకురాలేదు. ఒక్క బడి, ఒక్క గుడి తీసుకురాలేదు. నా హయాంలోనే స్మార్ట్ సిటీ తెచ్చిన. జగిత్యాల-వరంగల్ జాతీయ రహదారి మంజూరైంది నా హయాంలోనే. కరీంనగర్‌కు తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకువచ్చా. ట్రిపుల్ ఐటీ కూడా మన జిల్లాకు వచ్చింది. నా హయాంలోనే మొత్తం ప్రాసెస్ కూడా కంప్లీట్ అయింది. ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూమి సైతం కేటాయించాం. కానీ.. ఆ సమయంలోనే నేను ఓడిపోయాను. బండి సంజయ్ పట్టించుకొని మాట్లాడితే ఆ ట్రిపుల్ ఐటీ పనులు ప్రారంభమయ్యేవి. ఆయన అసమర్థత వల్లే జిల్లాకు ఉన్నత విద్య రాకుండా పోయింది. దాంతోపాటు దేశంలో 150 మెడికల్ కాలేజీలు వస్తే.. తెలంగాణకు ఒక్కటి కూడా తేలేకపోయారు.

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

2

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య వార్ నడుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గాన్ని తాను అభివృద్ధి చేశానంటే.. తాను చేశానంటూ ఒకరిపైకొకరు బలనిరూపణకు దిగుతున్నారు. ఏకంగా బహిరంగ సవాళ్లను సైతం విసురుకుంటున్నారు. వాళ్ల ప్రచారంలో ప్రధానంగా అభివృద్ధి అనే అస్త్రాన్ని ఎంచుకొని ముందుకు సాగుతున్నారు. అటు బండి సంజయ్.. ఇటు వినోద్ కుమార్ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నా.. వారు ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఎంతసేపూ తాము చేసిన డెవలప్‌మెంట్‌పై మాట్లాడుతుండడం గమనార్హం. ఈ క్రమంలో ప్రజల్లోనూ కొత్త కన్ఫ్యూజన్ కనిపిస్తోంది. అభివృద్ధి మాట పక్కన పెడితే అసలు ఉన్న సమస్య గురించి పట్టించుకునే వారు ఎవరని అడుగుతున్నారు.



# ఎవరి వల్ల అభివృద్ధో చర్చిద్దామా..?

**ఎంపీ, మాజీ ఎంపీలకు మంత్రి పొన్నం సవాల్**

**కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపు**

3

**బూత్‌ల వారీగా మెజార్టీ సాధించాలని బూస్టింగ్**

'మానకొండూరులో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కృషి చేసిన కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి సహకారంతో కవ్వంపల్లి 30 వేల మెజారిటీతో గెలుపొందారు. ఇప్పుడు 50 వేల మెజార్టీ రావాలి. మీ నియోజకవర్గంలో 316 బూత్‌లు ఉన్నాయి.. ఆ బూత్‌లలో మెజారిటీ రావాలి. నా దగ్గర ఉన్న 300 బూత్‌లలో 240బూత్‌లలో మెజారిటీ వచ్చింది. ప్రతి బూత్‌ను ఏ,బీ,సీ,డీ కేటగిరిలుగా విభజిస్తాం. 70 శాతం ఓట్లు తెచ్చుకున్న ఏ బూత్ అయినా మీరు అభివృద్ధికి పనులు అడగండి. మన నియోజకవర్గానికి మన ఎంపీ ఏం చేశారు? కనీసం గ్రామాల్లోకి కూడా రాలేదు. నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో తిరిగాను. మరి ఈ ఎంపీ పొలమపల్లి లాంటి పెద్ద గ్రామానికి మండల కేంద్రాలకు కూడా రాలేదు. బీజేపీ ఈ రాష్ట్రానికి, ఈ జిల్లాకి, ఈ నియోజకవర్గానికి ఏం చేసిందని చర్చ పెట్టండి. మీ బూత్‌లలో ఓడించడం ప్రారంభించండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

(తెలంగాణ క్యాపిటల్, అలుగునూర్)

## మూడేళ్లలో హైదరాబాద్-కరీంనగర్ ట్రైన్



లేదంటే పదవికి రిజైన్ చేస్తా

బీజేపీ హటావో.. భారత్ బచావో పిలుపుతో ముందుకు

వెలిచాల రాజేందర్ రావు

# బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్



నేను అభివృద్ధి చేశా.. నేను అభివృద్ధి చేశానంటూ ఎంపీ సంజయ్, మాజీ ఎంపీ వినోద్ చెప్పుకుంటున్నారు. అసలైన అభివృద్ధి నేను ఎంపీగా ఉన్నసమయంలో జరిగింది. నా హయాంలోనే కరీంనగర్‌కు పాస్‌పోర్ట్ కేంద్రం, పాలిటెక్నిక్ కాలేజీ, రేడియో స్టేషన్ తీసుకొచ్చిన. తిరుపతికి వారానికి రెండు సార్లు రైలు నా హయాంలోనే ప్రారంభమైం ది. ఏ ఊరికి వెళ్లినా నేను చేసిన అభివృద్ధి కనిపిస్తుంది. వీళ్లు ఏం చేశారని చెప్పుకుంటున్నారు. బండి సంజయ్ ఏమన్న అంటే రాముడి పేరు చెప్పుకుంటున్నాడు. ఆయన ఒక్కడే రాముని భక్తుడా..? మనమంతా కాదా..? శ్రీరామనవమికి మనం అందరం పోలేదా..? రాముడి ఫొటో లేకుండా గెలిచే దమ్ము సంజయ్‌కి ఉన్నదా..? వినోద్ కుమార్ పని ఎప్పుడో అయిపోయింది. ఆయన మాత్రం ఏం పట్టించుకున్నారు ఎంపీగా ఉన్నప్పుడు. ఇప్పుడు రాష్ట్రంలో బీఆర్ఎస్ లేదు. ఆయన ఎలా గెలుస్తాడు..?

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**పార్లమెంట్ నియోజకవర్గంలో పనులపై గొప్పాలు**

**ఎంపీ నిధుల విషయంలో గందరగోళం**

**స్మార్ట్ సిటీ నేను తెచ్చానంటే నేను తెచ్చానంటూ సవాల్**

**జాతీయ రహదారుల విషయంలోనూ అదే వైఖరి**

**ఆర్వోబీపైనా ఇద్దరి బలనిరూపణలు**

**అర్థం కాక ప్రజల్లో కన్ఫ్యూషన్**

**నా హయాంలోనే అభివృద్ధి జరిగిందంటున్న పొన్నం**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య వార్ నడుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గాన్ని తాను అభివృద్ధి చేశానంటే.. తాను చేశానంటూ ఒకరిపైకొకరు బలనిరూపణకు దిగుతున్నారు. ఏకంగా బహిరంగ సవాళ్లను సైతం విసురుకుంటున్నారు. వాళ్ల ప్రచారంలో ప్రధానంగా అభివృద్ధి అనే అస్త్రాన్ని ఎంచుకొని ముందుకు సాగుతున్నారు. అటు బండి సంజయ్.. ఇటు వినోద్ కుమార్ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నా.. వారు ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఎంతసేపూ తాము చేసిన డెవలప్‌మెంట్‌పై మాట్లాడుతుండడం గమనార్హం. ఈ క్రమంలో ప్రజల్లోనూ కొత్త కన్ఫ్యూజన్ కనిపిస్తోంది. అభివృద్ధి మాట పక్కన పెడితే అసలు ఉన్న సమస్య గురించి పట్టించుకునే వారు ఎవరని అడుగుతున్నారు.

**నిధులు తెచ్చింది ఎవరు..?**

ఇరువురు అభ్యర్థులు కూడా స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు తీసుకొచ్చామని తమతమ ప్రచారాల్లో చెప్పుకుంటున్నారు. ఇద్దరు కూడా సేమ్ ప్రాజెక్టులను తానే తెచ్చామని చెప్పుకుంటుండడం ఇప్పుడు చర్చకు దారితీసింది. ముగ్గురు నలుగురు వ్యక్తులు ఒక దగ్గర గుంపు అయితే వారి మధ్య సైతం ఇదే చర్చ నడుస్తోంది. అసలు తెచ్చిన పనులపై మాట్లాడుతున్న అభ్యర్థులకు కొత్త సమస్యలేవీ కనిపించడం లేదా అని గుసగుసలాడుతున్నారు. చాలా గ్రామాల్లో రోడ్ల సమస్య ఉంది. అలాగే నీటి సమస్య సైతం ఉంది. ఇళ్లు లేని పేదలు ఉన్నారు. వాటితోపాటే ఇంకా ఎన్నో సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులతోపాటు.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో ఈ సమస్యలకు పరిష్కారం చూపొచ్చు. కానీ.. ఎవరు కూడా అటు వైపుగా దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఎంతసేపు ఎవరికి వారు డబ్బాలు కొట్టుకునే సరికే సమయం గడిచిపోతోంది. దీనికితోడు.. ప్రజల్లో మరో చర్చ సైతం జరుగుతోంది. అసలు వీళ్లు చెబుతున్న స్మార్ట్ సిటీని తీసుకొచ్చింది ఎవరు..? జాతీయ రహదారులకు నిధులు తెచ్చింది ఎవరు..? అనే ప్రశ్నలు సైతం వినిపిస్తున్నాయి.

**స్మార్ట్ సిటీ అవినీతిపై మాట్లాడరే..?**

కరీంనగర్‌ను స్మార్ట్ సిటీ హోదా తీసుకొచ్చారు అంతవరకు సంతోషమే. తాను తెచ్చానంటే తాను తెచ్చానంటూ ఎవరికి వారుగా చెప్పుకుంటూనే ఉన్నారు. అంతవరకు బాగానే ఉన్నా.. మరి స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిపై మాత్రం ఎవరూ మాట్లాడడం లేదు. కేంద్రం నుంచి ఈ పథకం కింద రూ.1000 కోట్ల వరకు నిధులు వచ్చాయి. కానీ.. ఆ నిధులతో నగరంలో ఏపాటి పనులు చేశారో చూస్తే ఎవరికైనా అర్థం అవుతుంది. దానికితోడు చేసిన పనుల్లోనూ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. చేసిన పనులు సైతం సక్రమంగా లేవని నిరూపణ సైతం అయింది. అయితే.. అన్ని కోట్ల నిధులతో పనులు చేస్తే ఎక్కడ క్వాలిటీ కూడా కనిపించడం లేదు. మరి వీటిపై మాట్లాడే వారే కరువయ్యారు. స్మార్ట్ సిటీలో అవినీతిపై ఎంక్వైరీ చేయాలని అడిగే నాయకులే కరువయ్యారు. ఇప్పటికే ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని.. ఇకనైనా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఓటర్లు కోరుతున్నారు.




## నామినేషన్ దాఖలు

గంగాధర మండలం గట్టుబుత్కూర్ గ్రామానికి చెందిన పొత్తూరి రాజేందర్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి నామినేషన్ పత్రాలను అందజేశారు. కాగా.. గురువారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.



**హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కెసీఆర్ నుండి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్ కుమార్ బీ ఫారం అందుకున్నారు.**



## హైమాస్ లైట్ ఏర్పాటు

**తెలంగాణ క్యాపిటల్, గంగాధర:** గట్టుబూత్కూర్ గ్రామంలో రాములవారి గుట్ట వద్ద శ్రీరామనవమి పురస్కరించుకొని నవరాత్రులు గ్రామస్తులతో ఆ గుట్ట కిటకిటలాడింది. గుట్టపైన ప్రతిరోజూ గుట్టపై ఉన్న రాముని విగ్రహానికి ఉదయం సాయంత్రం పూజలు నిర్వహిస్తారు. నవరాత్రులలో చివరి రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి జాతరను ఘనంగా జరుపుతారు. పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు లేకపోవడం ఇబ్బంది కరంగా ఉండేది. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లి గుట్ట వద్ద హైమాస్ లైట్ లను ఏర్పాటు చేపించాలని కోరారు. ఇచ్చిన హామీ ప్రకారం హైమాస్ లైట్ ను ఏర్పాటు చేపించారు.

# దేశంలో ఇబ్బందుల్లో ప్రజాస్వామ్యం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్)**

దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో ఉందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంత్రి పొన్నం గురువారం నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. పది సంవత్సరాల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా ఇచ్చారా అని నిలదీశారు. విభజన హామీలను అమలు చేయని బిజెపి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంటు తలుపులు మూసి ఏర్పాటు చేశారని చెప్పిన నరేంద్ర మోడీ, ఈరోజు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ అమరవీరులను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచారని అన్నారు. హిందూ భక్తుడిని అని చెప్పుకుంటున్న బండి సంజయ్ ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం దేవాలయాలకు ఎందుకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. తాము కూడా రాముడి భక్తులమేనని.. శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించామని చెప్పారు. రాముడు ఫొటోతోపాటు మోడీ, బండి సంజయ్ ఫొటోతో కూడిన ఫొటోలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ఓట్లు అడుగుతుండడం సిగ్గుచేటని విమర్శించారు. ఆగస్టు 15 తర్వాత రైతు రుణమాఫీతోపాటు ఇంకా మిగిలి ఉన్న హామీలను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు తిరుపతికి వారానికి రెండు రోజుల రైలు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే, దీన్ని రోజువారిగా చేయించలేని దద్దమ్మ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, వినోద్ కుమార్ అని విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అవినీతి డబ్బులు తీసుకుంటున్న నరేంద్ర మోడీ, పరోక్షంగా అవినీతిని ప్రోత్సహించినట్టేనని అన్నారు.



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

POLITICAL NEWS

# ఎవరి వల్ల అభివృద్ధో చర్చిద్దామా..?

**ఎంపీ, మాజీ ఎంపీలకు మంత్రి పొన్నం సవాల్**

**కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో**

**గెలిపించుకోవాలని పిలుపు**

**బూత్‌ల వారీగా మెజార్టీ సాధించాలని బూస్టింగ్**

**(తెలంగాణ క్యాపిటల్, అలుగునూర్)**





'మానకొండూరులో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కృషి చేసిన కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి సహకారంతో కవ్వంపల్లి 30 వేల మెజారిటీతో గెలుపొందారు. ఇప్పుడు 50 వేల మెజార్టీ రావాలి. మీ నియోజకవర్గంలో 316 బూత్‌లు ఉన్నాయి.. ఆ బూత్‌లలో మెజారిటీ రావాలి. నా దగ్గర ఉన్న 300 బూత్‌లలో 240బూత్‌లలో మెజారిటీ వచ్చింది. ప్రతి బూత్‌ను ఏ,బీ,సీ,డీ కేటగిరిలుగా విభజిస్తాం. 70 శాతం ఓట్లు తెచ్చుకున్న ఏ బూత్ అయినా మీరు అభివృద్ధికి పనులు అడగండి. మన నియోజకవర్గానికి మన ఎంపీ ఏం చేశారు? కనీసం గ్రామాల్లోకి కూడా రాలేదు. నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో తిరిగాను. మరి ఈ ఎంపీ పొలమపల్లి లాంటి పెద్ద గ్రామానికి మండల కేంద్రాలకు కూడా రాలేదు. బీజేపీ ఈ రాష్ట్రానికి, ఈ జిల్లాకి, ఈ నియోజకవర్గానికి ఏం చేసిందని చర్చ పెట్టండి. మీ బూత్‌లలో ఓడించడం ప్రారంభించండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మానకొండూరు నియోజకవర్గం అలుగునూరులో అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఈ జిల్లా కాని వ్యక్తి వినోద్ కుమార్ అని.. ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని నిలదీశారు. పార్లమెంటులో ఎవరేం మాట్లాడారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. 'పార్లమెంటులో వినోద్ కుమార్ ఉండాలట. మేము 5 సంవత్సరాల్లో ఏం చేశామో ధైర్యంగా చెప్పుకునే హక్కు ఉంది. మొన్న కూడా అధికారంలోకి రాగానే ఆర్టీసిలో మహిళకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అందించాం. 500కి గ్యాస్ అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తాం. వరికి మద్దతు ఇస్తాం' అని చెప్పారు. 60 వేల కోట్ల అప్పు ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు.

### రాముడికి మేం భక్తులం కాదా..?


'రాముడికి మేం భక్తులం కాదా? అందరం రామ నవమి కళ్యాణంలో పాల్గొన లేదా..? మేం హిందువులం కాదా..? అందరి జన్మ గురించి తల్లుల గురించి మాట్లాడిన నీచ స్థాయి బండి సంజయ్‌ది. నువ్వు పుట్టినవని నర్స్ చెప్తే కానీ తల్లికి తెలియదు అని చెబుతున్నాడు. కేంద్ర ప్రభుత్వం నుండి దేవాలయాలకు నిధులు తెచ్చే ప్రసాద్ స్కీమ్ ఉంది. మరి నీ నియోజకవర్గంలో ఉన్న వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయాలకు నిధులు ఎందుకు తేలేదు..?' అని సంజయ్‌పై మంత్రి పొన్నం ఫైర్ అయ్యారు. తాను ఎంపీగా ఉండి తిరుపతికి రైలు తెచ్చానని, పాస్ పోర్ట్ కేంద్రం తెచ్చానని, కేంద్రీయ విద్యాలయాలు తెచ్చానని, మోడల్ స్కూల్స్, హాస్పిటల్స్ తెచ్చానని చెప్పారు. మరి ఈ సంజయ్, వినోద్ ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 'బీఆరెస్ నాకౌట్ లోనే ఔట్ అయిపోయింది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో నలుగురం ఎమ్మెల్యేలం కలిసి ఉన్నాం. మీకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సన్నాహక సమావేశాలు నడుస్తున్నాయి. ప్రతి మండలంలో మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తూ మీ వద్దకు వ స్తాం. నేను జిల్లా లీడర్‌ని.. రాష్ట్ర స్థాయి లీడర్ అని.. ఎన్నికల్లో ఏ పోస్ట్ ఉండదు. కరీంనగర్ లోక్ సభ గొంతు రాహుల్ గాంధీకి వినిపించాలి' అని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రారంభించిన అనేక పరిశ్రమలు.. ఇప్పుడు ఆదాని, అంబానీలకు మోడీ అమ్మకుంటున్నారని ఆరోపించారు. వడ్ల కొనుగోలుకు సంబంధించి ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం హుజూరాబాద్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

# మూడేళ్లలో హైదరాబాద్-కరీంనగర్ ట్రైన్

**లేదంటే పదవికి రిజైన్ చేస్తా**

**బీజేపీ హటావో.. భారత్ బచావో పిలుపుతో ముందుకు**

**కాంగ్రెస్ సీనియర్ నేత వెలిచాల రాజేందర్ రావు**



దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని.. బీజేపీ హటావో.. భారత్ బచావో నినాదంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. 'నంబర్ వన్ టీ 20 ప్లేయర్ పొన్నం ప్రభాకర్. కరీంనగర్ అభ్యర్థి ఇంకా ప్రకటించలేదు. నా పేరును పరిశీలిస్తున్నారు. ప్రవీణ్ రెడ్డి నాకు మిత్రుడు అనుచరుడు మాజీ ఎమ్మెల్యే అర్హుడే. తీన్మార్ మల్లన్న బలహీన వర్గాల బిడ్డ అర్హుడే. టికెట్ ఎవరికి వచ్చిన అందరం కలిసి పనిచేయాలి. బీఆర్ఎస్‌ను బొంద పెట్టాం. 110 డాలర్లు ఉన్నప్పుడు పెట్రోల్ 68ఉండే.. ఇప్పుడు 80 డాలర్లు ఉన్న పెట్రోల్ 110 ఉంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. రాంనాథ్ కోవిద్ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో దళిత వర్గానికి చెందిన వారని పూరీ జగన్నాథ్ టెంపుల్ లోపలికి రానివ్వలేదు. మొన్న రాష్ట్రపతి మూర్మ నిల్చుంటే మోడీ కూర్చొని ఉన్నారు. అది మోడీ బడుగు బలహీనవర్గాలకు ఇచ్చే అమర్యాద. కాంగ్రెస్ 6 గ్యారంటీలలో ఇప్పటికే 5 గ్యారంటీలను 3 నెలల్లోపు అమలు చేశాం. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దేశం మొత్తం రుణమాఫీ చేయడానికి పాంచ్ న్యాయ్ కాంగ్రెస్ హామీ ఇచ్చింది' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ హామీలను జనాల్లోకి తీసుకోవాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ వస్తే డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని.. దాంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. బండి సంజయ్ పట్టుపట్టి ఉండే ట్రిపుల్ ఐటీ వచ్చేదని, సైనిక్ స్కూల్ వచ్చేదని, ఇంకో టెక్స్ టైల్ వచ్చేదని, సంజయ్‌కి చదువు లేదు, ఎవరితో మాట్లాడడు, ఎవరి ఫోన్లు ఎత్తడు.. అని ఎద్దేవా చేశారు. కరీంనగర్ పరిధిలో ఉన్న ఆరు మున్సిపాలిటీ పరిధిలో 600 జనరల్ బాడీ సమావేశాలు జరిగితే ఒక్క సమావేశానికి కూడా హాజరు కాలేదని, హైదరాబాద్ నుండి ట్రైన్ సిద్దిపేట వరకు వచ్చిందని, కరీంనగర్ వరకు తెచ్చే బాధ్యత బండి సంజయ్ లేదా అని నిలదీశారు. తనకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే సైనికుడిలా పనిచేస్తాని, అభ్యర్థి ఎవరైనా గెలిపించుకుందామని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అయితే 3 సంవత్సరాల్లో కరీంనగర్ వరకు ట్రైన్ కంప్లీట్ చేస్తానని హామీ ఇచ్చారు. లేదంటే రిజైన్ చేస్తానన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకొద్దామని అన్నారు. గరీబ్ హటావో ద్వారా పేదరికాన్ని తరిమిన పార్టీ కాంగ్రెస్ అని.. ఉపాధి హామీ తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. డీసీసీ ప్రెసిడెంట్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. దారిలో ఓయాసిస్ లాగా తిరుగుతున్న తనకు కార్యకర్తలు దశ దిశ చూపెట్టారని అన్నారు. మోడీ ఆకాశాన్నంటిన ధరలు భూమి మీదకి తెస్తానన్న ధరలు తెచ్చారా అని ప్రశ్నించారు. మణిపూర్‌లో అల్లర్లు, చర్చిల దహనం, అమ్మాయిలపై అత్యాచారాలు, ఊచకతలు జరుగుతున్నా పట్టించుకున్నారా అని నిలదీశారు. ఎన్నికల్లోకి రాముడిని తీసుకొచ్చారని, రామరాజ్యం అంటే రాష్ట్రాలను కూల్చడమా అని ప్రశ్నించారు. పోయిన ఎన్నికల్లో ఒక నియంతను బొంద పెట్టామని, ఈ ఎన్నికల్లో మరో నియంత డిక్టేటర్‌ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజూరాబాద్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, వివిధ విభాగాల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

GENERAL NEWS

# రూ.2 లక్షల రుణమాఫీ పెద్ద బోగస్

**కొడిమ్యాలలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్**



**తెలంగాణ క్యాపిటల్, కొడిమ్యాల:** 'వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. మళ్లీ ఎన్నికలు రావడంతో ఇప్పుడు ఓటేయండి. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం పెద్ద బోగస్' అని బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 'రైతులు ఆరుగాలం పండించిన వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇవ్వలేనోడు.. తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొనలేనోడు.. ఏకంగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?' అంటూ మండిపడ్డారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల జాగాతోపాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, మహిళలకు నెలనెలా రూ.2,500 అకౌంట్లో జమ చేస్తామని, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తామని, వృద్ధులు, వికలాంగులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని నమ్మించి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలపై నిలదీయాల్సిన బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తాము చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ తో కుమ్మక్కయారని విమర్శించారు. అందులో భాగంగానే 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనకు టచ్ లో ఉన్నారని కేసీఆర్ చెబుతుంటే.. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని సీఎం చెబుతూ.. 6 గ్యారంటీలపై ప్రజల్లో జరుగుతున్న చర్చను దారి మళ్లించే కుట్రకు తెరదీశారని మండిపడ్డారు. గురువారం సాయంత్రం చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాలకు విచ్చేసిన సంజయ్ సమక్షంలో గౌరపూర్, దమ్మయ్యపేట, కొడిమ్యాల, నాచుపల్లి, హిమ్మత్ నగర్ లకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. కరీంనగర్లో రూ.12 వేల కోట్లతో అభివృద్ధి చేశానని.. అయినా కొంతమంది అడ్డగోలుగా మొరుగుతున్నరని అన్నారు. వాళ్ల తీరును చూసి ప్రజలు చీదరించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించకపోవడం వాళ్ల మూర్ఖత్వమని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ అభ్యర్థిని మీరెప్పుడైనా చూశారా? మీకెప్పుడైనా కలిశారా? బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నడైనా మిమ్మల్ని కలిశారా? ఆయనను సొంత పార్టీ కార్యకర్తలే పట్టించుకోవడం లేదు. కార్యకర్తలు, నాయకులను కూడా గుర్తు పట్టలేని మేధావి ఆయన' అని ఎద్దేవా చేశారు.

# బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు



**పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకోవాలి**

**బండి సంజయ్ బంపర్ మెజారిటీతో గెలవడం ఖాయం**

**బీజేపీ నేతలు ఎస్.కుమార్, సంగప్ప, గుగ్గిళ్లపు రమేశ్**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** లిక్కర్ స్కాం నిందితుడు వ్యాపారవేత్త శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇవ్వగానే బెయిల్ వచ్చిందంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేందని ప్రశ్నించింది. పొన్నం వ్యాఖ్యలు న్యాయ స్థానాన్నే అవమానించేలా ఉన్నాయని మండిపడింది. గురువారం ఎంపీ కార్యాలయంలో ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, కుమ్మరి శంకర్, కరండ్ల మధుకర్, రమణారెడ్డి, సొల్లు అజయ్ వర్మ తదితరులు ప్రెస్ మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ రాష్ట్ర నేతలు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. చివరకు సుప్రీంకోర్టుపై కూడా మాట్లాడే పరిస్థితి వచ్చింది. బూతులు మాట్లాడితే, తిడితే పేరొస్తుందనుకుంటే పొరపాటు. బీఆర్ఎస్ నేతలు కూడా గతంలో ఇట్లనే మాట్లాడితే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ నేతలది కూడా బీఆర్ఎస్ యూనివర్శిటీలోనే చదువుకున్నట్లున్నారు. లిక్కర్ స్కాంలో నిందితుడు శరత్ చంద్రారెడ్డి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇచ్చినందుకు ప్రతిఫలంగానే బెయిల్ వచ్చిందని పొన్నం మాట్లాడటం సిగ్గు చేటు. కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ 4 నుండి 5 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని తేలడంతో పొన్నంకు భయం పట్టుకుంది. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థే కరువయ్యారు. ఈ ఆందోళనతోనే పొన్నం ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నరు. దేశంలో ఏ సర్వే చూసినా నరేంద్రమోదీ ప్రభుత్వానికి 400 సీట్లు వస్తాయని తేలడంతో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నరు' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కయి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

## ముగిసిన శ్రీరామచంద్రుని పట్టాభిషేకం



**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వద్ద బుధవారం శ్రీరామనవమి వేడుకలు ముగిసాయి. గురువారం పురోహితుల మధ్య శ్రీరామచంద్రుని పట్టాభిషేకం జరిగింది. శ్రీరామనవమి వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తులకు, పుర ప్రముఖులకు, కార్యనిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.



## సాయికిరణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్**

**తెలంగాణ క్యాపిటల్, రామడుగు:** విద్యార్థులు సాయికిరణ్‌ను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. యూపీఎస్సీ ఫలితాల్లో రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయికిరణ్ జాతీయస్థాయిలో 27వ ర్యాంకు సాధించినందుకు గురువారం స్కూల్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన సాయికిరణ్ అంచెలంచెలుగా ఎదిగి ఆన్ లైన్ కోచింగ్తో నేషనల్ లెవల్ లో ర్యాంకు సాధించడం గర్వకారణమన్నారు. తన ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, కష్టపడి చదివితే ఎంతటి ఉన్నత స్థాయికైనా ఎదగవచ్చని నిరూపించారన్నారు. కార్యక్రమంలో స్కూల్ కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం, తేజ స్కూల్ కరస్పాండెంట్ దేవేందర్రావు, సామాజిక కార్యకర్త కల్లెపల్లి పర్శరాం తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యం వల్లే గర్భిణి మృతి

**ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** గర్భిణులు, పేద రోగులు వివిధ రోగాలతో ప్రైవేట్ హాస్పిటళ్లను ఆశ్రయిస్తే సకాలంలో వైద్యులు వైద్యం అందించకపోవడం వల్ల రోగులు చనిపోతున్నా వైద్య అధికారులు పట్టించుకోవడం లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ ఆరోపించారు. బుధవారం శ్రీలత నర్సింగ్ హోమ్ లో శిరీష మృతిపై విచారణ జరిపించాలని, ఆసుపత్రిని వెంటనే సీజ్ చేయాలని కోరుతూ బుధవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి సుజాతకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ కరీంనగర్ మండలంలోని తీగలగుంటపల్లికి చెందిన వర్షిణి పురిటి నొప్పులు రావడంతో ప్రసూతి కోసం నగరంలోని శ్రీలత మెటర్నిటీ నర్సింగ్ హోమ్ ప్రైవేట్ ఆసుపత్రిలో వారం క్రితం అడ్మిట్ అయిందని కాగా డెలివరీ చేసిన ఆరు రోజులకే ఆపరేషన్ వికటించి మహిళా మృతి చెందిందని వారు ఆరోపించారు. సోమవారం వరకు ఆరోగ్యంగానే ఉన్న వర్షిని డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిన్న మరణించడం దిగ్భ్రాంతికలిగించిన విషయమని డాక్టర్ల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనమన్నారు. సంబంధిత డాక్టర్లను ఆమె మృతి గల కారణాలను అడిగితే వివరణ ఇవ్వకుండా దాటవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచాల మురళి, శ్రీనివాస్, నరేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

GENERAL NEWS




# నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ఆగం చేసింది

**రుణమాఫీ సంగతి ఏమైంది..? మాజీ మంత్రి హరీశ్ రావు**

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని ఆగం చేసిందని.. డిసెంబర్ 9న చేస్తామన్న రుణమాఫీ సంగతి ఏమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రశ్నించారు. గురువారం బెజ్జంకిలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఆటకెక్కించిందని, 15000 రైతు భరోసా ఎక్కడ పోయిందని అడిగారు. వడ్లకు, మక్కలకు క్వింటాలుకు 500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంతో రైతులు 1800లకే వడ్లు అమ్ముకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డివి తుపాకీ రాముడి మాటలేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వచ్చి కరువు తెచ్చిందని, కేసీఆర్ పదేళ్ల పాలనలో చివరి గింజ వరకు ధాన్యం కొన్నారని పేర్కొన్నారు. 24 గంటల కరెంటు, రైతు కూలీలకు 12వేలు ఏమాయేనని నిలదీశారు. మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ గోసపడతారని పేర్కొన్నారు. జనవరి నెల పెన్షన్ ఎగబెట్టారని, పోస్టాఫీస్, బ్యాంకులకు వెళ్లి నిరీక్షణ చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. రాష్ట్రంలోని కోటి 42లక్షల మంది ఆడబిడ్డలను ప్రభుత్వం మోసం చేస్తోందని, మళ్లీ ఓట్లు అడగటానికి వస్తే చీపుర్లు, చాటలు పట్టుకుని సిద్ధంగా ఉండాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బండి సంజయ్ అభివృద్ధి కోసం ఐదు కొత్తలు తేలేదన్నారు. పబ్లిసిటీ తప్ప పని చేసుడు లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ వాళ్లకు కళ్ళు నెత్తికెక్కాయని, బీఆర్ఎస్ ఉండదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గుగ్గిళ్లలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని కొట్లాడతామని తెలిపారు. తోటపల్లి, అనంతగిరి ప్రాజెక్టులు కట్టి నీలిచ్చామని చెప్పారు.

## దుబాయిలో ఓబులాపుర్ వాసి మృతి

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** దుబాయ్ చరిత్రలోనే కనీవిని ఎరుగని అకాల వర్షాలతో అతలాకుతలం అవుతోంది. కాగా.. ఈ వర్ష బీభత్సానికి ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన ఏనుగుల భాస్కర్ మృతి చెందినట్లు సమాచారం. మృతునికి భార్య చంద్రకళ ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మధ్యనే భాస్కరు సెలవు మీద ఇంటికొచ్చి 10 రోజుల క్రితమే వెళ్ళినట్టు సమాచారం. దుబాయ్ లో కురుస్తున్న అకాల వర్షాలకు కారులోనే ఉండి వర్ష బీభత్సానికి భయపడి గుండె పోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భాస్కర్ మరణంతో కన్నీరు అవుతున్నారు.

# రాములోరి పెళ్లి వేడుకల్లో మంత్రి



**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** కోహెడ మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన శ్రీరామనవమి సందర్భంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై పెళ్లి తంతు ముగిసే వరకు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్వే జనా సుఖినోభవంతు అంటూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు బాగుండాలని, శ్రీ సీతారాముల వారిని కోరుకున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని అంశాలకు ప్రతిస్పందిస్తానని, ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకొని వస్తే, పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానన్నారు. ఆయన ఈ సందర్భంగా స్వామివారికి 5,116 రూపాయలను కట్నం చదివించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, బసవరాజు శంకర్, బండి పెళ్లి నారాయణ, వర్కోలు ఎంపీటీసీ జయరాం, దూల శ్రీనివాస్, బొబ్బల ఆదిరెడ్డి, కేడిక లింగమూర్తి, చెప్యాలా శ్రీనివాస్ గౌడ్, చిట్టి సుధాకర్, వెంకటరెడ్డి పలువురు రామభక్తులు, ఆలయ ప్రధాన పూజారి రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం వినోద్ కుమార్‌ను గెలిపించండి



**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో తన భర్త బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని ఉపాధి హామీ కార్మికులను బోయినపల్లి మాధవి కోరారు. గురువారం ఆమె ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి, తిప్పాపురం, అనంతగిరి, తాళ్లపల్లి, ఇల్లంతకుంట గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలను కలిశారు. వ్యవసాయ క్షేత్రాలలోకి వెళ్లి తన భర్తను గెలిపించాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా పూర్తి చేయలేదని అన్నారు. తన భర్త ప్రజల్లో ఉండే వ్యక్తి అని.. అభివృద్ధి జరగాలంటే వినోద్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో అధికారంలో ఉన్న బండి సంజయ్ కుమార్ ఏం చేయలేదని పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మీసరగండ్ల అనిల్ కుమార్, ఎండి సాదుల్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా మాజీ సర్పంచులు, కార్యకర్తలు, చాలామంది ప్రచారంలో కనిపించలేదు. అనంతరం మాధవి అంతగిరి గ్రామంలో పోచమ్మ తల్లికి మొక్కు చెల్లించుకున్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం పూర్వజన సుకృతమని అని, అన్ని వృత్తులలో కన్నా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైందని గుగ్గిల్ల, గాగిల్లాపూర్ గ్రామాల ఎంపీటీసీ కొమిరె మల్లేశం గౌడ్ స్పష్టం చేశారు. ఆయన బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు బట్టు చంద్రయ్య పదవీ విరమణ కార్యక్రమంలో గురువారం పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పవన్ సింగ్, అమ్మ కమిటీ చైర్మన్ కల్లేపల్లి పుష్పలత, తడకపల్లి తిరుమల, మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు



**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** జిల్లాలోని మత్స్య కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకోనున్నట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం అన్నారు. గురువారం రోజున సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో మొదటి పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఆయన పై విధంగా మాట్లాడారు. జిల్లాలోని 116 ప్రాథమిక సహకార సంఘాల సభ్యులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయుటకు ఎజెండా అంశాలను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా సొసైటీ యొక్క ఆదాయ మార్గాలు మత్స్యకారుల సంక్షేమం కొరకు తీసుకోవలసిన చర్యల గురించి ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా సహకార అడిట్ అధికారి రామకృష్ణ ,జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, వైస్ చైర్మన్ అంబటి శేఖర్, పాలకవర్గ డైరెక్టర్లు గాడిచర్ల దేవయ్య, శ్రీనివాస్, జెట్టి దేవయ్య, నిమ్మల బాబు, పిట్టల బాబు, పని శివరామకృష్ణ, నల్లమోహన్, యామ తిరుపతి పాల్గొన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992